- ఒకే రోజు రెండుసార్లు 'మంత్రి'గా ప్రమాణం
- వైభవోపేతంగా పూరీ జగన్నాథ రథయాత్ర
- భారతీయులకు తగ్గిన ఈబీ-5 వీసాల జారీ
- వాట్సాప్ వెరిఫికేషన్ మార్క్ ఇక నీలి రంగులో!
- మందు పార్టీతో ఓటర్లకు కాంగ్రెస్ నేత 'కృతజ్ఞతలు'

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


మంగళవారం TUESDAY 9.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 14 ‖ వెల (Price) రూ.6.50

తదియ

మంగళవారం, సూర్యోదయం: 5-48, సూర్యాస్తమయం: 6-55. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: తదియ ఉదయం 6-09 వరకు, తదుపరి చవితి. నక్షత్రం: ఆశ్లేష ఉదయం 7-53 వరకు, తదుపరి మఖ. వర్జ్యం: రాత్రి 9-04 నుంచి రాత్రి 10-50 వరకు. రాహుకాలం: పగలు 3-37 నుంచి సాయంత్రం 5-15 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-25 నుంచి ఉదయం 9-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-15 నుంచి రాత్రి 11-59 వరకు. అమృతకాలం: ఉదయం 6-09 నుంచి ఉదయం 7-52 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline






పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. నిరసనకు దిగిన సుమారు 500మందిని అదుపులోకి తీసుకుని సిటీ ఆర్మ్‌డ్ గ్రౌండ్స్‌కు పోలీసులు తరలించారు. అక్కడ లైట్లు కూడా తీసేయడంతో చీకట్లోనే సెల్‌ఫోన్ల వెలుగులో నిరసన కొనసాగించిన నిరుద్యోగులు.. అక్కడి నుంచి ప్రదర్శనగా బయల్దేరి అర్ధరాత్రి ఆర్ట్స్ కాలేజీ వద్ద బైఠాయించారు.

# సర్కారుతో ఢీఎస్సీ!

## పోలీసు నిర్బంధంలోనూ నిరుద్యోగుల రణగర్జన

## అర్ధరాత్రి ఆందోళన.. ఆర్ట్స్‌కాలేజీ వరకు ర్యాలీ, ధర్నా

### బీఆర్ఎస్ సర్కారే బాగుండె!

'సార్.. కొలువుల కోసం మేం శాంతియుతంగా నిరసన తెలుపుతున్నం. మేంఎలాంటి అరాచకాలకు పాల్పడటం లేదు. మా డిమాండ్లను ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నం. ఇప్పుడున్న కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ సర్కారే బాగుండె!.. ఇంత నిర్బంధం గతంలో ఎన్నడూ చూడలె'

- నిరసనను అడ్డుకున్న పోలీసుల కాళ్లపై పడి ఓ నిరుద్యోగి ఆవేదన



- డీఎస్సీ వాయిదా, పోస్టుల పెంపు కోరుతూ పాఠశాల డైరెక్టరేట్ ముట్టడించిన నిరుద్యోగులు
- అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు, అరెస్టులు
- నిరసనకు కృష్ణయ్య, బీఆర్ఎస్వీ నేతల మద్దతు
- డీఎస్సీ పరీక్షలు యథాతథం.. సర్కారు స్పష్టీకరణ
- ప్రభుత్వ మొండివైఖరిపై నిరుద్యోగుల ఆగ్రహం

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ)/సిటీ బ్యూరో/ఖైరతాబాద్: డీఎస్సీ పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలి.. 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలనే ప్రధాన డిమాండ్లతో డీఎస్సీ అభ్యర్థుల పోరుబాట ఉగ్రరూపం దాల్చింది. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగ అభ్యర్థులు సోమవారం హైదరాబాద్ సైఫాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ (డీఎస్ఈ) కార్యాలయాలన్ని ముట్టడించారు. పోలీసుల ముళ్ల కంచెలను దాటుకుంటూ పెద్ద సంఖ్యలో చేరుకున్న అభ్యర్థులు గేటు పైనుంచి దూకేందుకు యత్నించారు. దీంతో పోలీసులు, అభ్యర్థుల మధ్య తోపులాట చోటుచేసుకున్నది. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు తరలిరావడంతో వారిని నిలువరించడంలో పోలీసులు విఫలమయ్యారు. ప్రభుత్వ మొండివైఖరిపై నిరుద్యోగ అభ్యర్థులు ధ్వజమెత్తారు. పరీక్షల గడువు సమీపిస్తున్నా, తమ వినతిని పట్టించుకోని కాంగ్రెస్ 12వ పేజీలో

# ఇదేనా ప్రజా పాలన?

# సికాస మాజీ నేత అరెస్ట్



- రమాకాంత్‌ను పట్టుకెళ్లిన పోలీసులు.. సింగరేణిలో కలకలం
- ఇంట్లో చొరబడి లాక్కెళ్లారన్న మానవ హక్కుల వేదిక
- పదేండ్లుగా సాధారణ జీవనం సాగిస్తున్నాడని లేఖలో వెల్లడి
- రామకృష్ణాపూర్‌లో అరెస్ట్ చేసినట్టు చెప్పిన పోలీసులు
- సికాస పునర్నిర్మాణానికి కృషి చేస్తున్నాడంటూ ఆరోపణ
- ఖండించిన హక్కుల సంఘాలు.. విడుదలకు డిమాండ్
- ఆయన ప్రాణాలకు ప్రభుత్వానిదే బాధ్యత : హరీశ్‌రావు

కరీంనగర్, జూలై 8(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధకాండ మొదలుపెట్టిందని, జనజీవన స్రవంతిలో కలిసిన విప్లవ సంఘాల మాజీ నాయకులపై ఉక్కుపాదం మోపేందుకు ప్రయత్నిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా పోలీస్ బృందాలను ఏర్పాటు చేసిందనే వాదనలు వస్తున్నాయి. సికాస మాజీ నాయకుడు రమాకాంత్ అలియాస్ మహ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పదేండ్లుగా ప్రజాజీవితంలో ఉన్న రమాకాంత్‌ను జమ్మికుంటలోని సొంత ఇంట్లో పోలీసులు దౌర్జన్యంగా చొరబడి, ఎలాంటి నోటీసు లేకుండా, బంధువులకు చెప్పకుండా జీపులో ఎక్కించుకొని పోయినట్టు మానవహక్కుల వేదిక లేఖ విడుదల చేసింది. మందమర్రి, రామకృష్ణాపూర్ ప్రాంతాల్లో మావోయిస్టు పార్టీ సానుభూతిపరులకు రమాకాంత్ కరపత్రాలు పంచుతుండగా అరెస్ట్ చేసినట్టు పోలీసులు చెబుతున్నారు. ఈ విషయాన్ని లోతుగా పరిశీలిస్తే రాష్ట్ర ప్రభుత్వం 'మాజీ'లపై నిర్బంధకాండకు శ్రీకారం చుట్టిందన్న విమర్శలు వస్తున్నాయి. ఒకప్పుడు ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమాలు, పోరాటాలకు సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస)పూర్తిస్థాయిలో మద్దతిచ్చింది. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గనులపై పోరాటాలు చేసింది. తెలంగాణ ఆవిర్భావం, ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంతో అన్ని విప్లవ సంఘాలు దాదాపు తమ కార్యకలాపాలు తగ్గించాయి. ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు 9వ పేజీలో

## పింఛన్‌పై దివ్యాంగుల మహాధర్నా





ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రూ.6 వేల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగులు సోమవారం ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా చేపట్టారు. దివ్యాంగుల హక్కుల చట్టం -2016ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. 3

## ఆటో కార్మికుల ఆగ్రహ జ్వాల





ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలంగాణ ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఆరునెలలు దాటినా ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం హిమాయత్‌నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను కార్మికులు దహనం చేశారు. 3

## పంచాయతీ కార్మికుల ఆందోళన



10నెలలుగా వేతనాలను చెల్లించకపోవడంపై పంచాయతీ కార్మికులు భగ్గుమన్నారు. వందలమంది కార్మికులు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌ను సోమవారం ముట్టడించారు. నెలలతరబడి జీతాలు రాకపోవడంతో కుటుంబాలను పోషించలేక అప్పులపాలవుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే వేతనాలను చెల్లించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 3

### ఆర్మీ కాన్వాయ్‌పై భారీ ఉగ్రదాడి

- నలుగురు భారత జవాన్ల వీర మరణం
- సైన్యం ప్రతిఘటనతో టెర్రరిస్టుల పరారీ 7

### నీట్ లీక్ నిజమే.. రీ-టెస్ట్ మా చివరి చాయిస్

- నీట్-యూజీ లీకేజీల పిటిషన్లపై సుప్రీం కోర్టు వ్యాఖ్య
- ప్రశ్నపత్రం లీకేజీ తీవ్రతపై లోతుగా దర్యాప్తు జరపాల్సిందే
- పూర్తి వివరాలు ఇవ్వాలని కేంద్రం, ఎన్టీఏకు ఆదేశాలు
- దర్యాప్తుపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సీబీఐకి సూచన 7

# రుణమాఫీకి భూముల తాకట్టు!

## నిధుల కోసం సర్కార్ అన్వేషణ.. 400 ఎకరాలు కుదువ పెట్టాలని నిర్ణయం

- మొత్తం 31వేల కోట్లు అవసరం
- రుణంగా 20 వేల కోట్లు సేకరణ
- మిగిలిన నిధుల కోసం తండ్లాట
- పరిశ్రమలశాఖ భూముల తాకట్టు
- కాంట్రాక్టర్లకు బిల్లుల నిలిపివేత
- పెన్షన్లు కూడా అందుకే ఆపినట్టు ప్రభుత్వంపై ఆరోపణలు



హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అష్టకష్టాలు పడుతున్నది. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును నిలిపివేయడం, పింఛన్ల చెల్లింపు వంటి సంక్షేమ పథకాలను కొద్దికాలం ఆపివేయడం, ప్రభుత్వ భూములను తనఖా పెట్టడం వంటి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తున్నది. తాజాగా పరిశ్రమల శాఖకు చెందిన 400 ఎకరాల భూములను కుదువ పెట్టాలని నిర్ణయించింది. సుమారు 20 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలకు తనఖా పెట్టి.. రూ.10 వేల కోట్లు సమీకరించాలని భావిస్తున్నట్టు సమాచారం. ఈ మేరకు కోకాపేట, రాయదుర్గం వంటి ప్రాంతాల్లోని ఖరీదైన స్థలాలను ఎంపికచేసింది. వీటి బహిరంగ మార్కెట్ విలువ రూ.20 వేల కోట్ల వరకు ఉంటుందని పరిశ్రమలశాఖ వర్గాలు తెలిపాయి. వాస్తవానికి టీజీఐఐసీ భూములను తనఖా పెట్టి రూ.5000 కోట్లు 11వ పేజీలో

# లోకల్ బాకీ 3 వేల కోట్లు

## పైసా విదల్చని కాంగ్రెస్ సర్కార్.. పల్లె-పట్టణ ప్రగతికి మంగళం

## పడకేసిన పారిశుద్ధ్యం.. చెత్త, దుర్గంధంతో వ్యాధుల విజృంభణ

- పంచాయతీల నిర్వహణపై ఏడు నెలల్లోనే నీలినీడలు
- అప్పులు తెచ్చి నెట్టుకొస్తున్న గ్రామ కార్యదర్శులు
- మరమ్మతులు కరువై మూలకు పడిన ట్రాక్టర్లు
- పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు రాక 6 నెలలు
- వ్యాధుల బారిన ప్రజలు.. పెరుగుతున్న డెంగ్యూ కేసులు

హైదరాబాద్/వనపర్తి, జూలై 8 (నమస్తే తెలంగాణ) : నిన్నమొన్నటిదాకా దేశస్థాయిలో వెలుగులీనిన తెలంగాణ పంచాయతీలు ఇప్పుడు కళతప్పాయి. 'పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు' అన్న గాంధీజీ స్ఫూర్తితో కేసీఆర్ తొమ్మిదేండ్ల పాటు ఎంతో కృషి చేసి అభివృద్ధి చేసిన గ్రామాలు నేడు జీవం కోల్పోతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడు నెలలుగా ఖాతాల్లో పైసా లేక జీపీలు కునారిల్లుతున్నాయి. పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు ప్రభుత్వం మూడు వేల కోట్ల బకాయి పడింది. ఆర్థిక 11వ పేజీలో

### బిల్లులిస్తరా.. సావాల్నా?

20 లక్షలు పెట్టి పనులు చేసిన.. చెల్లింపులేవి? 11

కరీంనగర్‌లో మాజీ సర్పంచ్ భర్త ఆత్మహత్యాయత్నం

# అర్చకుల బదిలీ!

## ఆలయ ఉద్యోగులకూ స్థానచలనం

### ప్రతిపాదనలు సిద్ధం చేసిన దేవాదాయశాఖ



హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అర్చకులు, ఆలయ ఉద్యోగులతోపాటు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులకు సైతం బదిలీలను వర్తింపజేస్తున్నారు. వీరిలో కొందరు నియామకం జరిగినప్పటి నుంచి ఒకేచోట పనిచేస్తుండగా, మరి కొందరు సుమారు 20-25 ఏండ్ల నుంచి స్థానచలనం లేకుండా కొనసాగుతున్నారు. దీంతో అర్చకులను, ఆలయ ఉద్యోగులను బదిలీ చేసేందుకు దేవాదాయ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆ శాఖలో దాదాపు 60-70% మంది ఉద్యోగులు గత పదేండ్ల నుంచి ఒకేచోట పనిచేస్తున్నారు. కొందరైతే ఏకంగా 15-20 ఏండ్ల నుంచి స్థానచలనం లేకుండా కొనసాగుతున్నారు. పదోన్నతులు లభించినా పాత 2వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹70

ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 114

డ్రెస్డ్ స్కిన్‌తో కిలో 197

రిటైల్ లైవ్ బర్డ్ కిలో 136

స్కిన్‌లెస్ కిలో 224

Conditions Apply.


# 'కురియన్' గురి ఎవరిపై?

## ఏఐసీసీ త్రిసభ్య కమిటీ రాకతో రాష్ట్ర నేతల్లో గుబులు

- మెజార్టీ ఎంపీలు ఎందుకు గెలువలేదు?
- తప్పిదం సీఎందా? ఇన్‌చార్జి మంత్రులదా?
- నిగ్గుతేల్చనున్న కమిటీ
- రేపటి నుంచి క్షేత్రస్థాయిలో 3 రోజుల అధ్యయనం

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై ఆ పార్టీ అధిష్ఠానం ఏర్పాటుచేసిన కురియన్ కమిటీ ఈ నెల 10 నుంచి రాష్ట్రంలో పర్యటించనుంది. రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా బీజేపీతో సమానంగా ఎనిమిది సీట్లు రావడాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. ఇందుకు కారణం, కారకులు ఎవరన్నది నిర్ధారించేందుకు సీనియర్ నేత పీజే కురియన్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్నది. కాంగ్రెస్ అభ్యర్థులు కచ్చితంగా గెలిచే సీట్లుగా అంచనావేసి ఓటమిపాలైన నియోజకవర్గాల్లో మాత్రమే కమిటీ పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఓటమికిగల కారణాలు, బాధ్యులపై అధిష్ఠానానికి నివేదిక సమర్పించనుంది. ఓడిపోయిన అభ్యర్థులను, నియోజకవర్గపు ఇన్‌చార్జిగా వ్యవహరించిన మంత్రిని, ఆ పరిధిలోని ఎమ్మెల్యేలను, ముఖ్యనేతలను, 3వ పేజీలో

### 35 మందికి కార్పొరేషన్ పదవులు

మార్చిలోనే జీవో.. సోమవారం బయటికి 3

# టోకెన్ విధానం మాకొద్దు

..అది పైరవీకారుల కోసమే!

- కాంట్రాక్టర్లను, ఉద్యోగులను ఒకే గాటన కట్టడం సరికాదు
- డీఏలు 5 వేల కోట్లు, బిల్లులు 3 వేల కోట్లు పెండింగ్‌లోనే
- తక్షణమే సప్లిమెంటరీ బిల్లులు, డీఏలను విడుదలచేయాలి
- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం
- మాకు కావాల్సింది ఐఆర్ కాదు.. 41శాతం ఫిట్‌మెంట్



'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు 2



# పేదల ఇండ్లపైకి కాంగ్రెస్ బుల్డోజర్

- అనుమతులు ఉన్నా ఇండ్ల కూల్చివేత
- 2008లోనే కాంగ్రెస్ పాలనలో ప్లాట్ల క్రమబద్ధీకరణ.. ఎన్వోసీ జారీ
- ఇప్పుడు సీలింగ్ అంటూ వేధింపులు
- టార్గెట్ పెట్టుకుని మరీ కూల్చివేతలు
- అడ్డుకున్న మేయర్.. కార్పొరేటర్లు
- ఇదీ కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్ 11